క్లుప్తంగా

చవితిని ప్రశాంతంగా జరుపుకుందాం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): ఆగస్టు 27వ తేదీ నుంచి ప్రారంభమయ్యే చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకుందామని చిత్తూరు నగర గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రామభద్ర పిలుపునిచ్చారు. చిత్తూరు నగరంలోని ఓ ప్రైవేటు భవనంలో సభ్యులు సమావేశమయ్యారు. ఉత్సవ నిమజ్జన ఏర్పాట్లపై చర్చించారు. వినాయక చవితి నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూద్దామని పిలుపునిచ్చారు. నిమజ్జన ప్రాంతంలో ముందస్తుగా ఏర్పాట్లు చేద్దామన్నారు. కార్యక్రమంలో సభ్యులు సభ్యులు గోళ్ల హరిప్రసాద్, వెంకటేష్, సిద్ధూ, జయచంద్ర, హేమంత్, సునీల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వెక్కాలియమ్మన్ ఆలయంలో చండీయాగం


హోమపూజలు చేస్తున్న అర్చకులు

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు మండలం తుమ్మింద గ్రామంలోని వెక్కాలియమ్మన్ ఆలయంలో శనివారం మహా సరస్వతి చండీయాగం భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈసందర్భంగా వేదపండితులు ఉదయం అమ్మవారికి అభిషేక పూజలు చేయించారు. అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం మహా సరస్వతి చండీయాగం శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ పూజలకు పాఠశాల విద్యార్థులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కమిటీ ఆశయం మేరకు పని చేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

చిత్తూరు రూరల్(కాణిపాకం): సర్వోదయ మండల కమిటీ.. ఆ ఆశయం మేరకు పనిచేస్తుందని ఆ సంఘనేతలు పేర్కొన్నారు. చిత్తూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లా సర్వోదయ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడిగా రమేష్‌బాబు, ఉపాధ్యక్షుడు ప్రసాద్‌కుమార్, రిప్రజెంటేటివ్‌గా నటరాజ్, ప్రధాన కార్యదర్శిగా క్రిస్టి, దాస్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా రమాదేవి, జాయింట్ సెక్రటరీగా ప్రసాద్, ట్రెజరర్‌గా పుష్పరాజ్, పీఆర్‌ఓగా సుధాకర్, మెంబర్లుగా దివ్యభారతి, అబ్రహం, మునిరత్నంను ఎన్నుకున్నట్లు చెప్పారు.

వేడుకగా నాగాలమ్మ జాతర


అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం ఆటోనగర్‌లో వెలసిన నాగాలమ్మ ఆలయం వద్ద శనివారం నాగాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రతిమను వీధిలో కొలువుదీర్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేడు ఆడి జాతర

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరంలోని మేస్త్రీ వీధిలో ఉన్న పడవేట్టు యల్లమ్మ ఆలయంలో ఆదివారం ఆడిజాతర మహోత్సవం జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు అమ్మవారిని కొలువుదీర్చి విశేష పూజలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం కలశాల ఊరేగింపు ఉంటుందన్నారు. అలాగే మొలకట చెట్టు, అగ్గికుండ, గంజి కుండ, గెరిగ ఊరేగింపు జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు అగ్నిగుండ ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

బంగారుపాళెం: మండల కేంద్రం బంగారుపాళెంలో నిర్వహించనున్న ఇషా గ్రామీణ క్రీడోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుమార్‌రాజా, చిత్తూరు క్రీడాప్రాధికార సంస్థ అధ్యక్షుడు బాలాజీ అన్నారు. శనివారం బంగారుపాళెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణా క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23, 24వ తేదీల్లో జిల్లాస్థాయి వాలీబాల్, త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా పంచాయతీలకు సంబంధించిన గ్రామీణ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని సూచించారు. రిజిస్ట్రేషన్ ఉచితమని, ఇందుకోసం 8300030999 నంబరులో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు తులసిరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు, పరదేశి, ఇషా కోర్డినేటర్లు స్వామిదక్షిత్, వినోద్, మహేష్, హరి పాల్గొన్నారు.

నమ్మించి మోసగించడం బాబుకు అలవాటే..!


క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విజయానందరెడ్డి నాయకులు

- జిల్లాలో 25 వేల మందికి అన్నదాత సుఖీభవ ఎగవేత
- సూపర్‌సిక్స్ హామీల అమలులో సీఎం చంద్రబాబు మోసం
- 31, 32వ డివిజన్‌లో బాబుష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమంలో విజయానందరెడ్డి


పాల్గొన్న స్థానికులు

చిత్తూరు కార్పొరేషన్: ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగించడం దుర్మార్గమని చిత్తూరు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రామ్‌నగర్‌కాలనీలో 31, 32 డివిజన్లలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నాయకులు ఇమ్రాన్, కృష్ణమూర్తి, ముత్తు, షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం అలికికాని హామీలిచ్చి, ఇప్పుడు అవి అమలు చేయకుండా చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో కూటమి అక్రమాలు ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే చాలామంది ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు పెట్టారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని.. జనమంతా వారిని నిలదీయాలన్నారు. ప్రజల తరఫున వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ పోరాడుతుందన్నారు. కూటమి పాలనతో రాష్ట్రంలోని ఏ ఒక్కరూ సంతృప్తిగా లేరని.. రాష్ట్రంలో ఇబ్బంది పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అధికార పార్టీ నాయకుల అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టు, కేసులతో వేధిస్తున్నారని ధ్వజమెత్తారు.

కూటమి మోసాలు వివరించాలి..

ఏడాది దాటినా ప్రభుత్వం ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కూటమి మోసాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, నగర పార్టీ అధ్యక్షుడు కేపీ శ్రీధర్, మొదలియార్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానజగదీష్, ఉద్యోగుల పెన్షనర్ల విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయసింహారెడ్డి, గుడిపాల మండల పార్టీ అధ్యక్షుడు ప్రకాష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి చిన్నా కోరారు. కార్యక్రమంలో నాయకులు చాన్‌బాషా, మస్తాన్, రాజేష్, ఆనంద్, నవీన్, నవాజ్, మధురెడ్డి, మనోజ్‌రెడ్డి, ఇర్ఫాన్, నౌషద్, నవాజ్, హమీద్, వెంకటేష్, జబ్బా, ప్రేమ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవలో భారీ కోతలు

కూటమి పాలనలో రైతులకు ఇవ్వనున్న అన్నదాత సుఖీభవ పథకంలో భారీ స్థాయిలో లబ్ధిదారులకు కోత విధించారని వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి విమర్శించారు. శనివారం ఈ అంశంపై ఆయన మీడియాతో మాట్లాడారు. సంవత్సర కాలంగా పథకం అమలు చేయకుండా కాలయాపన చేశారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను మూడు విడతలుగా ఇవ్వనున్నట్లు తెలుస్తోందన్నారు. మొదటి విడతలో భాగంగా డబ్బులు పడుతుందని రైతులు ఎదురు చూస్తుంటే అందులోనూ ఆంక్షలు పెట్టి జిల్లాలో 25వేల మందిని అనర్హులుగా గుర్తించారన్నారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి తీరా అధికారంలో వచ్చాక ఇలా కోత విధించడం అన్యాయమన్నారు.

పీఎం కిసాన్ యోజన పథకం నగదు జమ

చిత్తూరు రూరల్ (కాణిపాకం): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.20 వేలులో భాగంగా మొదటి దఫా రూ.7 వేలు రైతుల ఖాతాల్లో 'అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్ యోజన' నిధులు జమ చేసినట్లు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. శనివారం చిత్తూరు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ యోజన' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రూ.4 వేలు టన్నుకు రాయితీ ఇస్తోందన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించినట్లు మామిడి గుజ్జు పరిశ్రమలు తోతాపురికి కిలో రూ.8 ఇవ్వాలన్నారు. రైతులకు అన్యాయం చేసే పరిశ్రమలపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నేడు రైతులకు ఇచ్చిన హామీ అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎస్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, వ్యవసాయ శాఖ ఏడీ ఉమ, మార్కెటింగ్ ఏడీ పరమేశ్వరన్, ఏఓ వేణుగోపాల్, ఎంపీడీఓ శిరీష, తహసీల్దారు కులశేఖర్, రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.


చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గురజాల

పీఎం కిసాన్ నిధుల విడుదల

యాదమరి: పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా మొదటి విడత నిధులకు సంబంధించి రైతులకు చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కె.మురళీమోహన్ అందజేశారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరిగిన నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో యాదమరి, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, బంగారుపాళెం టీడీపీ నాయకులు, తహసీల్దార్ పార్థసారథి, ఎంపీడీఓ వేణు, ఏఓ దీప పాల్గొన్నారు.

ముగ్గురికి జరిమానా

చిత్తూరు అర్బన్: మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి రూ.30 వేలు జరిమానా విధిస్తూ చిత్తూరులోని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాజశ్రీ మంగళవారం తీర్పునిచ్చారు. చిత్తూరు ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ గత రెండు రోజులుగా వాహనాలు తనిఖీ చేస్తుండగా పలువురు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. మొత్తం ముగ్గురిపై కేసు నమోదు చేసి, కోర్టుకు తరలించారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.30 వేలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించిన 17 మందికి రూ.1000 చొప్పున విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

నేడు బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ

చిత్తూరు కార్పొరేషన్: నగరంలో ఆదివారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి తెలిపారు. ఉదయం పది గంటలకు స్థానిక 40 డివిజన్ తోటపాళ్యం నవత ట్రాన్స్‌పోర్ట్ వద్ద, సాయంత్రం 5 గంటలకు 12వ డివిజన్ రామాపురం చర్చి వద్ద, తదుపరి 13వ డివిజన్ మాపాక్షి ధర్మరాజులు గుడి వద్ద, 14, 15 డివిజన్ల పరంగా న్యూ ప్రశాంత్‌నగర్ గంగమ్మ గుడి వద్ద కార్యక్రమం ఉంటుందన్నారు. ఆయా డివిజన్ల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని వివరించారు.


సర్వేకి సహకరించండి

గుడిపాల: స్వామిత్ర సర్వేకి ప్రతి ఒక్కరూ సహకరించాలని వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శి సుందరేషన్ తెలిపారు. శనివారం వసంతాపురం సచివాలయంలో స్వామి త్రపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో భూములకు సంబంధించి రీసర్వే ఎలా జరిగిందో ప్రస్తుతం గ్రామాల్లో వారి ఇళ్లకు సంబంధించి కొలతలు వేసి వారికి ఇంటికి సంబంధించి పట్టా ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటన్నింటినీ ఆన్‌లైన్‌లో పెడతామన్నారు. దీంతో పాటు ఇంటి స్థితిగతులు, ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందన్నారు. మాజీ సర్పంచ్ రెడ్డప్ప, వెల్ఫేర్ అసిస్టెంట్ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.


గుడిపాల మాట్లాడుతున్న సర్పంచ్ రజనీకాంత్

కుప్పంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పోటుగారి భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకులు శనివారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టి కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీటీసీ సెగ్మెంట్ ఉప ఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు తమ పార్టీ మహిళ గీత వెళ్లిందన్నారు. ఆ సమయంలో అక్కడున్న టీడీపీ నాయకులు ఆనంద్‌రెడ్డి అతని అనుచరులు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శివశంకర్ తదితరులపై విచక్షణా రహితంగా దాడులు చేసి వాహనాలను ధ్వంసం చేశారన్నారు. దేశ విదేశాల్లో తనకు మంచి ఆదరణ ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గంలో ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా రౌడీలను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కనీసం నామినేషన్ వేసేందుకు ఏ పార్టీ అభ్యర్థులు ముందుకొచ్చే పరిస్థితి కుప్పంలో లేదన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. దాడులకు పాల్పడిన టీడీపీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శివశంకర్, రమేష్‌బాబు, ప్రభాకర్, పరదేశి, మహిళా నాయకులు కుమారిరెడ్డి పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కూటమి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం
- ఏడాది గడచినా హామీల ఊసే లేదు
- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిద్దాం
- నియోజకవర్గ సమన్వయకర్త సునీల్‌కుమార్


బంగారుపాళెం: క్యూఆర్ కోడ్ పోస్టర్లు విడుదల చేస్తున్న సునీల్‌కుమార్, నాయకులు

బంగారుపాళెం: బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమం ద్వారా మేనిఫెస్టో పేరిట చంద్రబాబు చేసిన మోసాలను తీసుకెళ్దామని వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని పాలేరు గ్రామంలోని కల్యాణ మండపంలో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమంపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది గడచినా హామీలు సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్‌సిక్స్, మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయలేక విఫలమైయ్యారని దుయ్యబట్టారు. పథకాల గురించి ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. బాబు మోసాలపై క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చి వారికి అండగా నిలుస్తారని తెలిపారు. కూటమి నాయకులకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. పథకాలలో కోతలు విధించి ప్రజలను మోసగిస్తోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా, ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా కేసులు పెట్టడంలో గ్యారెంటీ అనిపించుకుంటోందని దుయ్యబట్టారు.


బంగారుపాళెం: మాట్లాడుతున్న సమన్వయకర్త సునీల్‌కుమార్

ఎంపీ మిథున్‌రెడ్డిపై కేసు అక్రమం

ఎంపీ మిథున్‌రెడ్డిపై అన్యాయంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆయన ఆరోపించారు. మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కామరాజు, ప్రధాన కార్యదర్శి కమలాపతిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గజేంద్ర, మండల మహిళా అధ్యక్షురాలు వాణిప్రియ, నియోజకవర్గ వ్యవసాయ సంఘం అధ్యక్షుడు పాలాక్షిరెడ్డి, సోషల్‌మీడియా రాష్ట్ర జాయింట్ కార్యదర్శి కిషోర్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు 14 మంది ఎంపిక


సమీవుల్లా, బాబా ఫక్రుద్దీన్, అబ్దుల్ రహమాన్, సలీం బాషా

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలోని మిట్టూరులోని కుట్టి స్టడీ సర్కిల్‌లో కోచింగ్ తీసుకున్న వారిలో 14 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఆ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పవనకుమారి వెల్లడించారు. శనివారం ఆమె ఎంపికైన విద్యార్థుల వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ.. తమ స్టడీ సర్కిల్‌లో సీఈడీఎం ఎంపిక చేసిన పలువురు మైనారిటీ అభ్యర్థులకు ఉత్తమ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఉత్తమ శిక్షణ పొందిన నలుగురు అభ్యర్థులు సమీవుల్లా జిల్లాస్థాయిలో మైనారిటీ విభాగంలో 3వ ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. అలాగే బాబా ఫక్రుద్దీన్, అబ్దుల్ రహమాన్, సలీం బాషా జిల్లాస్థాయి ర్యాంకులు సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. అలాగే 10 మంది నిరుద్యోగులు తమ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారని ఆమె వెల్లడించారు.

వ్యాధుల కట్టడికి పక్కా ప్రణాళిక

చిత్తూరు రూరల్ (కాణిపాకం): సీజనల్ వ్యాధుల కట్టడికి పక్కా ప్రణాళిక అవసరమని జిల్లా క్షయ నివారణ అధికారి వెంకటప్రసాద్ అన్నారు. గరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం ల్యాబ్ టెక్నీషియన్లతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తితో అనుమానిత కేసులు నమోదైతే తక్షణం వారికి రక్త, గళ్ల పరీక్షలు చేయించాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ వారికి పలు సూచనలు చేశారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం

చిత్తూరు రూరల్ (కాణిపాకం): చిత్తూరు నగరం గిరింపేటలోని దుర్గాంబ దేవస్థాన హుండీని శనివారం లెక్కించారు. హుండీ లెక్కించగా రూ.3,28,688 భక్తులు కానుకల రూపంలో సమర్పించుకున్నారు. వీటి లెక్కలు పక్కాగా ఉంటాయని, ఇందులో ఎలాంటి పొరపాటు జరగదని ఆలయ అధికారులు చెప్పారు. కార్యక్రమంలో ఈఓ తిమ్మారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యమే రక్షణ కవచం

గుడిపాల: ఆడ పిల్లలకు ఆత్మస్థైర్యం, ధైర్యమే రక్షక కవచాలని ప్రముఖ కవి గురజాల ఫౌండేషన్ అధ్యక్షుడు పి.హరికృష్ణారెడ్డి అన్నారు. శనివారం సీసీఆర్ కళాశాల, నరహరిపేట జెడ్పీ హైస్కూల్‌లో ఉభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉభయ భవిత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడపిల్లలు, స్వీయరక్షణ, సంరక్షణతో తమని తాము కాపాడుకోవాలని సూచించారు. అభయ ఫౌండేషన్ రూపొందించిన దశ మంత్రాలను అప్రమత్తంగా ఉండడం, ప్రతిఘటించడం, అనుచిత స్పర్శ, బాధలు పంచుకోవడం, అనంతశక్తి నీవే అంశాల మీద విద్యార్థులకు వివరించారు. స్వీయ రక్షణ పద్ధతులను సేఫ్టీ టూల్స్‌ను ఉపయోగించి తమను తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. అనంతరం అభయ భవిత క్యాలెండర్లను పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన దేశభక్తి పాటలు, మహిళా చైతన్య గీతాలు ఆకట్టుకున్నాయి.


సమావేశంలో మాట్లాడుతున్న హరికృష్ణారెడ్డి

ఆదర్శ స్కూల్‌గా తీర్చిదిద్దుకుందాం


మాట్లాడుతున్న పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సీతాపతినాయుడు


హాజరైన పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు

ఐరాల: పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల సమష్టి కృషితో పాఠశాలను మరింత ఆదర్శవంతంగా మార్చుకోవాలని పూర్వ విద్యార్థి, ప్రొఫెసర్ శేషన్ పిలుపునిచ్చారు. శనివారం ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు సీతాపతినాయుడు, సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పాఠశాల వజ్రోత్సవ ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శేషన్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాయర్లు, ప్రభుత్వ అధికారులు, టీచర్లు, హెచ్‌ఎంలు, క్రీడాకారులు, పోలీసులుగా, వివిధ రంగాల్లో ఎదిగారన్నారు. సీతాపతినాయుడు మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితుల మధ్య చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగడం గొప్ప విషయమన్నారు. అనంతరం గతేడాది పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థి రోహిత్‌కు రూ.10 వేల నగదు అందించారు. అలాగే స్థానిక పాఠశాలలో, జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 8 మంది విద్యార్థులకు ఒక్కొకరికి రూ.3 వేలు చొప్పున నగదు అందజేశారు. సీనియర్ అడ్వకేట్ ఆదినారాయణరెడ్డి, నరసింహం, ఎంపీడీఓ ధనలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రంగస్థలం రంగానికి బళ్లారి రాఘవ విశేష సేవలు

చిత్తూరు కలెక్టరేట్ : రంగస్థలం నాటకానికి బళ్లారి రాఘవాచార్య విశేష సేవలందించారని జాయింట్ కలెక్టర్ విద్యాధరి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో బళ్లారి రాఘవాచార్య జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. జేసీ మాట్లాడుతూ తాడిపత్రి ఆచార్య అనే పేరు పొందిన బళ్లారి రాఘవాచార్య రంగస్థలం నాటకంలో వైవిధ్యమైన పాత్రలు పోషించారన్నారు. తొలితరం కళామతల్లి ముద్దుబిడ్డగా నేటి తరం నటీనటులకు ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. రాయలసీమలో జన్మించిన రాఘవాచార్య రంగస్థలంలో తన నటనతో ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. గాంధీజీతో పాటు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌తో నటనలో శభాష్ అనిపించుకున్నారన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ మోహన్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ వాసుదేవన్ పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న జేసీ విద్యాధరి

ప్రైవేటు స్కూల్ బస్సు మొరాయింపు

తవణంపల్లి: మండల కేంద్రంలో ఉన్న ఓ ప్రైవేటు స్కూల్ బస్సు శనివారం సాయంత్రం మొరాయించింది. దీంతో బస్సులో వెళ్తున్న విద్యార్థులు గమ్యం చేరుకోవడానికి దిక్కులు చూడాల్సి వచ్చింది. చిత్తూరులోని మురుగానిపల్లెలో ఓ స్కూల్ బస్సు స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సాయంత్రం 5 గంటల సమయంలో టైరు పంక్చర్ కావడంతో రోడ్డు పక్కకు వెళ్లిపోయింది. డ్రైవర్ అప్రమత్తంతో బస్సును కంట్రోల్ చేసి ఆపివేశాడు. బస్సు అకస్మాత్తుగా ఆగిపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. బస్సును సమీపంలోని పెట్రోల్ బంకు దగ్గరకు తరలించారు. విద్యార్థులు ఇంటికి చేరుకోవడానికి నానా అవస్థలు పడ్డారు. తమ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చి గమ్యం చేరుకున్నారు.


రోడ్డుపై వేచి ఉన్న విద్యార్థులు

ట్రైనీ కలెక్టర్ తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ నరేంద్రపడాల్


గుడిపాల : మండలంలోని వసంతాపురం సచివాలయాన్ని ట్రైనీ కలెక్టర్ నరేంద్రపడాల్ తనిఖీ చేశారు. సచివాలయంలోని ఉద్యోగుల విధులు, వారు చేస్తున్న పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీల్లో చేస్తున్న పనులు, వాల్టా చట్టం, స్వామిత్ర సర్వే వివరాలు, పంచాయతీ విధులు, వాటి పనులపై వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గుడిపాల తహసీల్దార్ శ్రీనివాసులుతో కొంతసేపు మాట్లాడి రికార్డులను పరిశీలించారు.

తల్లిపాలే పురిటి బిడ్డకు శ్రేయస్కరం

ఐరాల: అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని పొలకల రెడ్డివారిపల్లెలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బాలింతలు, గర్భిణులు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి కాన్పు వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధకశక్తి పెంపొందుతుందన్నారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం శ్రీపతిరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం

బంగారుపాళెం: బాలింతలు, గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ వినుతశ్రీ అన్నారు. మండలంలోని దుండువారిపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి

సంపూర్ణ పోషణతో ఆరోగ్యం

గుడిపాల: తల్లిపాలతోనే పిల్లల సంరక్షణ ఎదుగుదలకు శ్రేష్టమైందని ఐసీడీఎస్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంతకుమారి, సర్పంచ్ పెరిల్లా అన్నారు. సోమవారం కిల్లారిపల్లె, 189 కొత్తపల్లె, అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.